# క్షణికం

- కాకాని కమల

సాయంత్రం మునిమాపు వేళ.

పచ్చని చేలగట్ల మీంచి తలమీద పచ్చి గడ్డిమోపు పెట్టుకుని వేగంగా నడుస్తోంది పొన్నమ్మ.

ఊరి చివర పైరగాలి చల్లగా వున్నా పొన్నమ్మ మనసు కుతకుత ఉడికి పోతోంది.

కొద్ది క్షణాల క్రితం చూసిన దృశ్యం ఆమె గుండెని దహించివేస్తోంది.

సాయంత్రం మునిమాపు వేళ.

పచ్చని చేలగట్ల మీంచి తలమీద పచ్చి గడ్డిమోపు పెట్టుకుని వేగంగా నడుస్తోంది పొన్నమ్మ.

ఊరి చివర పైరగాలి చల్లగా వున్నా పొన్నమ్మ మనసు కుతకుత ఉడికిపోతోంది.

కొద్ది క్షణాల క్రితం చూసిన దృశ్యం ఆమె గుండెని దహించివేస్తోంది.

పచ్చి వేరుసెనగ తంపటేసిన నాలుగు కట్టలు ఇంటికి తీసుకుని పోదాం, ఇంటి కాడ పిల్లలు తింటారు అనుకుంటూ అటుగా వచ్చింది.

పొలంలో ఎవరూ లేరు.

మగని కోసం చుట్టూ కలియజూసింది.

దూరంగా దొరగారి బోరుబాయి గది ముందు మగడు కనిపించాడు. కానీ ఒంటరిగా కాదు, పక్కనే చింత పూల రయిక తొడుక్కుని తలనిండా ఎఱ్ఱ గన్నేరు పూల చెండా పెట్టుకుని వున్న సాయిత్రి కూడా కనిపించింది. అది కిలకిలా ఇరగబడి నవ్వుతోంది.

దాని భుజాల మీద చేతులేసి దాన్ని బోరుబాయి మోటారున్న గదిలోకి తీసుకెళ్లాడు పొన్నమ్మ భర్త. ఆ గదిలోకి పోయి తలుపులు మూసుకున్నారు.

దూరం నుంచి ఆ దృశ్యం చూసిన పొన్నమ్మ గుండె భగ్గుమంది.

ఒంటికి దుష్ట శక్తి ఏదో ఆవహించినట్లు అయింది.

కళ్లల్లోంచి నిప్పులు చిమ్ముతుంటే శివం పూగుతున్నదానిలా ఇంటికి వచ్చింది.

అరవై ఏళ్ల అత్త ఓ మూలకి ముడుచుకుని కూర్చుంది. పిల్లలిద్దరూ ఆకలంటూ కాళ్లకి చుట్టుకున్నారు.

కళ్లల్లోంచి దుముకుతున్న నీటిని అదుపు చేసుకుంటూ పొయ్యి ముట్టించి అన్నం కుండ పెట్టింది.

దొరగారి పెండ్లాం ఇచ్చిన లేత వంకాయ తరిగి మూకుట్లో వేసింది. కుతకుతమంటున్న అన్నం కుండని తెడ్డుతో కలుపుతూ ఎఱ్ఱగా మండుతున్న మంటలకేసి చూస్తూ ఉండిపోయింది.

కళ్లముందు సాయిత్రి, దాని భుజం మీద చెయ్యేసిని మగడే కనిపిస్తున్నారు.

ఇంతకుముందు ఒకసారి మామిడి తోటలో చెట్ల చాటున వాళ్లిద్దర్నీ చూసింది. ఇంకొకసారి దొరగారి గడ్డివాము పక్కన, ఆ తరువాత గేదెల్ని కడుగుతూ వాళ్లిద్దరూ కలసి జలకాలు ఆడడం చూసింది.

అది అడిగిందని చెరువులో మధ్యకి వెళ్లి కలువ పూలు కోసి దానికి తెచ్చివ్వడం కూడా చూసింది.

"పొన్నమ్మ మగనికి, ఆ సాయిత్రికి మద్దెన ఏదో యవ్వారం నడుస్తుందంటగా..." అని ఊళ్లో వాళ్ళు చెప్పుకోవడం, "ఏవే పొన్నమ్మ మీ ఆయన నిన్ను నీ పిల్లల్ని వదిలేసి ఆ సాయిత్రిని చేసుకుంటాడంట?" అంటూ అమ్మలక్కలు పొన్నమ్మను అడగడం కూడా జరిగింది.

పొన్నమ్మ మనసు ఉడికిపోతోంది. ముందు 'అలాంటిదేంలేదు' అని బొంకాడు మల్లేష్. కానీ తరువాత తరువాత "అవును అయితే ఏంటి? మా ఇద్దరి మధ్య సంబంధం కుదిరింది. కానీ పిల్లలకి నీకు ఏం తక్కువ చేశానని? సాయిత్రిని నేను పెళ్లి ఎందుకు చేసుకుంటాను? దానికి ఇంతకుముందే పెళ్లి అయిందిగా" అన్నాడు.

"అవును అయింది. కానీ దాన్ని మగడు వదిలేసి ఎటో పోయాడుగా" అంది.

"పోతే మళ్లీ రాడా? నేను దాన్ని మనువాడితే ఆడు నా కాళ్లు ఇరగ్గొడతాడు" అన్నాడు.

"దానితో సరసాలు ఆడితే ఇరగ్గొట్టడా?" అంది పొన్నమ్మ.

"అదే నాతో ఆడుతోంది. మగనికి ఆ సమాధానం ఏదో అదే చెప్పుకుంటుంది" అన్నాడు.

"అంతేగానీ దాన్ని నువ్వు వదలవన్నమాట" అంది అక్కసుగా.

"దాన్ని వదిలేకదా ఇంటికి వచ్చాను" అన్నాడు.

"ఇదిగో ఇలాంటి మాటలు వద్దు. మళ్లీ నువ్వు దానికేసి కన్నెత్తి చూశావంటే నేనూ, నా పిల్లలు కట్టకట్టుకుని ఏ బావిలోనో దూకుతాం" అంది.

సాయిత్రితో మగడు కనిపించినన్నిసార్లు పొన్నమ్మ మగనితో అలా అంటూనే ఉంది. అర్ధరేత్రిదాకా మగనితో శివంగిలా పోట్లాడుతూనే వుంది. అయినా మల్లేష్ సాయిత్రితో ఎకసెక్కాలు ఆడుతూ కనిపిస్తూనే వున్నాడు.

"ఏంటి బెదిరిస్తున్నావా? సస్తే సావు" అంటూనే ఉన్నాడు మల్లేష్. సాయంత్రం మళ్లీ చూసింది వాళ్లిద్దర్నీ.

పొన్నమ్మ మనసు ఉడికిపోతోంది.

ఇవ్వాళ తాడో పేడో అనుకుంది మసాలా కారం కూరలో చల్లుతూ.

అన్నం వార్చి, అత్తకి పిల్లలకి వంకాయ కూర, పొద్దున్న కాచిన చేపల పులుసు పోసి అన్నం పెట్టింది.

పొన్నమ్మకి ఆకలిగా వుంది. కానీ తినబుద్ధి కావడంలేదు.

"ఇవ్వాళ తాడో పేడో..." ఆకలి కడుపుతో పిల్లల పక్కన పడుకుంది.

రాత్రి పది దాటుతుంటే ఇంటికి వచ్చాడు మల్లేష్. గుడిసె తలుపు తోసుకుని లోనికి వస్తూనే "పొన్నీ! అన్నం పెట్టు. ఆకలి మండిపోతోంది" అన్నాడు.

అంతే!

శివంగిలా మీద పడింది.

"ఆ సావిత్రితో తిరగద్దు అంటే ఎందుకు తిరుగుతున్నావ్?'' అంటూ రంకె వేసింది. మగడ్ని కొట్టినంత పని చేసింది.

మల్లేష్ ఎదురు తిరిగాడు.

"నా ఇష్టం. ఛస్తానంటివిగా చావు. నాకు నీ శని విరగడైపోతుంది'' అంటూ పెళ్లాన్ని తన్నాడు. జుత్తు పట్టుకుని వంగదీసి వీపుమీద దభిదభి బాదాడు. "ఛీ...ఎదవ కొంప'' అంటూ బయటకి వెళ్లిపోయాడు.



అత్త లేచి కాస్సేపు నెత్తిన చెయ్యి పెట్టుకుని కూర్చుని సణుగుతూ మళ్లీ పడుకుంది.


పొన్నమ్మకి రోషం తన్నుకొచ్చింది.

"ఛస్తే చావు. నేను దాని దగ్గరికే పోతా. నీ పీడ ఇరగడైపోతుంది'' మగని మాటలు శూలాల్లా పొడుస్తుంటే నిద్రపోతున్న పిల్లని పమిట చెంగుతో వీపున కట్టుకుంది. పెద్ద పిల్లని భుజాన వేసుకుంది.

దయ్యం పట్టినదానిలా పెద్ద పెద్ద అడుగులు వేస్తూ అడ్డదోవన పొలాలకాడికి వచ్చింది. పొలం పక్కన పది బారల పెద్ద మోట బావి.

'ఛస్తే చావు. నీ పీడ విరగడైపోతుంది. దాని దగ్గరికే పోతా...' భర్త మాటలు మనసుని విరిచి ముక్కలు చేస్తున్నాయి.

'పో...ఎదవకానా. ఫో. నాకు నా పిల్లలకి నీ పీడ కూడా ఇరగడైపోతుంది. ఇంక ఏకంగా దానితోనే పో' అంటూ దభ



## మరో వివాదం

సినీతారలీమధ్య ఐటెం నెంబర్ సాంగ్స్‌లో ఎక్కువగా నటిస్తున్నారు. అయితే కొన్నిసార్లు ఈ పాటలు వివాదాస్పదమవుతుంటాయి. ముజఫీర్ చిత్రంలో ఐటెం నెంబర్ సాంగ్ లో నటించిన మోడల్ యానాగుప్తా నిర్మాతని తప్పుపడుతోంది. వీరిద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు గానీ యానా మాత్రం నిర్మాతకి తనకీ మధ్య ఏం జరగలేదంటోంది. 'ఆ సినిమాకి సంబంధించిన పాట గురించి మా మేనేజర్ నిర్మాత సంజయ్‌గుప్తాతో మాట్లాడారు. తరువాత రోజు మీడియాలో మేం ఇద్దరం గొడవ పడ్డాం అని వచ్చింది' అంటోంది యానా. ఈ వివాదం అంతటికీ కారణం మీడియానే అంటోంది.

దభ నడుస్తూ బావి దగ్గరకు వచ్చింది.

మరో ఆలోచన లేకుండా భుజం మీది పెద్దపిల్లని తీసి ధబ్బున బావిలోకి పడేసింది. ఆ కుదుపుకి వీపునున్న పిల్ల నిద్రలో వులిక్కిపడి కెవ్వున రాగం అందుకుంది.

దాని రాగం పూర్తిగా సాగకుండానే పొన్నమ్మ కూడా ధబ్బున బావిలోకి దూకింది.

బావి నీళ్లల్లోకి దూకుతుంటే లోపలి ఒర తలకి గట్టిగా కొట్టుకుంది. వెర్రి కేక పెడుతూ నూతిలోకి జారిపోయింది పొన్నమ్మ. బుడుంగుమంటూ పెద్ద శబ్దం వచ్చింది.

బావికి దగ్గరగా వున్న పాకలో కూర్చుని చుట్ట తాగుతున్న దొరగారి పెద్ద పాలెకాపు భూమయ్య ఆ శబ్దానికి, పిల్ల ఏడుపుకి అదిరిపడుతూ పాకలోంచి ఇవతలికి వచ్చాడు. అదురుపాటుగా "ఎవరాలు?" అంటూ అరిచాడు.

పక్క పాకలో వున్న తక్కిన పాలెకాపులు కూడా అదిరిపడుతూ "ఏందే ఈ చప్పుడు? ఇంత అర్ధరేత్తరేల పసిబిడ్డ ఏడుపు ఇనొచ్చింది" అనుకుంటూ లాంతర్లు పుచ్చుకుని పాకలోంచి ఇవతలికి వచ్చారు పొలాలకి కావలా కోసం వచ్చిన పాలెగాళ్ళు.

బుడుంగుమన్న నీళ్ల శబ్దం రావడంతో బిలబిలా బావి దగ్గరకు పరుగెత్తారు.

'నీళ్లల్లో ఎవరో పడ్డారు' అనుకుంటూ పొలికేకలు పెట్టారు. లాంతర్లు వంచి బావిలోకి చూసారు.


ఎవరో నీళ్లల్లో బుడుంగుమంటూ మునకలు వేయడం కనిపించింది. నీళ్లమీద తెల్ల కోక తేలుతోంది.

"ఓరినాయనో ఎవరో ఆడకూతురు పిల్లల్తో పడిందే" అనుకుంటూ అరవసాగారు.

ఈత తెలిసిన ఇద్దరు పాలెగాళ్ళు ధబ్బున బావిలోకి దూకారు. తక్కినవాళ్ళు పశువుల పాకల్లోంచి మోకాలు తెచ్చారు. పగ్గాలు కట్టి నీళ్లల్లోకి వదిలారు.

పొన్నమ్మని, పిల్లల్ని రెండు గంటల తరువాత నీళ్లల్లోంచి బయటకి తీసారు. పిల్లలు నీళ్ళు తాగడంతో శవాలే బయటకు వచ్చాయి.

పొన్నమ్మ బతికింది. కానీ బావి ఒర తలకి బాగా తగలడంతో రక్తం వరదలు కట్టింది. పొలం కాపలాకి వచ్చిన పాలెగాళ్లకి ఆ రాత్రి శవ జాగరణే అయ్యింది.




విషయం తెలిసిన మల్లేష్ వచ్చాడు. తల బాదుకున్నాడు. పడున్న పిల్లల్ని బొంది చేసాడు. పొన్నమ్మని బండిలో వేసుకుని పక్క ఊళ్ళో వున్న సర్కారు ఆసుపత్రికి తీసుకెళ్లారు.

ఆమె తలకి పెద్ద దెబ్బ తగిలి మతి చలించింది.

పదిరోజుల తరువాత పొన్నమ్మని ఇంటికి తెచ్చుకున్నాడు.

ఆ తెల్లారి చుక్క తెగి పడినట్లు సావిత్రి మగడు వచ్చాడు.

"సావిత్రి! నాకు దుబాయిలో పని దొరికిందే. యజమాని ఎంటపోయిన ఏడాది నుంచి ఆడనే వున్న. ఇప్పుడు నిన్ను కూడా ఎంట తీసుకెళ్లడానికి వచ్చాను" అంటూ సావిత్రిని తీసుకెళ్లిపోయాడు.

"అన్ని విధాల నేను నాశనం అయినా" అనుకున్నాడు తల బాదుకుంటూ మల్లేష్.

***

తెల్లవారుతూనే లేచి వంట చేయడం, మతి చెడిన పెళ్లానికి, ముసలి తల్లికి ఇంత పెట్టడం మల్లేష్ వంతు.

"పిల్లలు...పిల్లలు..." అని ఏడుస్తూ పొన్నమ్మ అస్తమానం అరచేతులు చూసుకుంటుంది. వాళ్లని తోసేస్తున్నట్లు చేతులు దొప్పల్లా చేసి ముందుకి వెనక్కి చేతుల్ని కదిలిస్తుంది. బావి దగ్గరకు పరుగెత్తుతుంది.

పగలు అయితే ఎవరో ఒకరు చూసి వెనక్కు గుంజుతారు. కానీ రాత్రిళ్ళు కూడా నిద్రలో లేచి గుడిసె తలుపు తెరుచుకుని బావి దగ్గరకు పరిగెడుతుంది.

"మోటుబాయి చుట్టూ ఇనుపముళ్ళు కట్టించు దొరా" అన్నాడు ఒకరోజు మల్లేష్ 'నా పిల్లల్ని బలి తీసుకుంది. నా పెళ్లాన్ని బలి తీసుకుంటుందేమో' అన్నట్టు బెంగగా.

"అట్లనేరా" అన్నాడు దొర.

'పొన్నమ్మకి ప్రాణం ఉంటే సరా. మతి చెడి దాని బతుకు బలి అయిందిగా. ఆ మల్లేసుగాడికి ఈ బుద్ధి ఆనాడే ఉంటే బాగుండేది' అనుకుంటాడు దొర నిర్లక్ష్యంగా.

***

ఆనందం అయినా ఆవేశం అయినా క్షణికమే. కానీ ఒక్కోసారి అవి తెచ్చే అనర్థాలు జీవితాల్ని తలక్రిందులు చేస్తాయి. బ్రతుకంతా ఏడిచేలా చేస్తాయి!

★